**No. 1(12)/CLCSS/Misc/Fake Loans/2020-21**

# భారత ప్రభుత్వం
# సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ
# అభివృద్ధి కమిషనర్ (ఎం.ఎస్.ఎం.ఇ) కార్యాలయం

7వ అంతస్థు, ఏ వింగ్
నిర్మాణ్ భవన్, న్యూఢిల్లీ
తేదీ.18 సెప్టెంబర్ 2020

## మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త

కొంత మంది కపట వ్యక్తులు ఈ మంత్రిత్వ శాఖ అధీనంలోని వివిధ పథకాల క్రింద ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ నుంచి నేరుగా రుణాలు అందేటట్లు చేస్తామనే నెపంతో ప్రజలను సంప్రదిస్తూ డబ్బు వసూలు చేస్తున్నట్లు మా మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చింది.

ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం తమకు చెందిన ఏ క్రెడిట్ పథకానికీ వ్యక్తిగత లబ్ధిదారులను నేరుగా సంప్రదించదని ఇందు మూలంగా తెలియజేయడమైనది. ఈ మంత్రిత్వ శాఖకు చెందిన క్రెడిట్ పథకాలన్నిటినీ బ్యాంకులు, ఆర్థిక సహాయ సంస్థల ద్వారానే అమలు చేయడం జరుగుతుంది. ఎం.ఎస్.ఎం.ఇ రుణాలు/పథకాలకు దరఖాస్తు చేయదలచిన వ్యక్తులు తమ సమీపంలోని ప్రభుత్వ రంగ వాణిజ్య బ్యాంకులను సంప్రదించాల్సి ఉంటుంది. ఎం.ఎస్.ఎం.ఇ రుణ సౌకర్యాల వివరాలన్నీ ఈ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ http://msme.gov.in, http://dcmsme.gov.in, http://champions.gov.in లో లభిస్తాయి.

ఎంటర్‌ప్రెన్యూర్స్ మరియు ప్రజలు నేరుగా గానీ, వెబ్‌సైట్ల ద్వారా గానీ, ఫోన్ ద్వారా గానీ ప్రలోభ పెట్టే కపట వ్యక్తుల పట్ల అప్రమత్తంగా, ఉండాలని ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ సూచిస్తోంది. ఇటువంటి కపట వ్యక్తులు లేదా సంస్థలతో లావాదేవీలు జరపడం వల్ల వారికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని, మంత్రిత్వ శాఖ ఇందుకు ఎటువంటి బాధ్యతా వహించదని ఎం.ఎస్.ఎం.ఇ మంత్రిత్వ శాఖ వ్యాపారులను, ప్రజలను హెచ్చరిస్తోంది.

— * * * —